

కవితాభూషణ శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారికి అమలాపురంలో సన్మానం జరుపబడినప్పటి ఫొటో

సంక్రాంతికి వెళ్లిన దంపతులు

చిన్నకథ

"ఏమండీ! ఈడుగ ఏ తారీఖున?" పార్వతి కాఫీ అందిస్తూ ఎంతో నమ్రతగా భర్తని తెలిసింది. ఆమెకు సంక్రాంతి పీరోజునఅయిందీ లియక గాదు. పుట్టింటికి వెళ్లాలనే తన అభిప్రాయాన్ని వెలిబుచ్చే ముందుగా కొంత ఉపోద్ఘాతం ద్వారా భర్త వాతావరణ సూచనలు తెలుసుకోవాలని అలా అడిగింది.

ఈ రకం ప్రశ్న పార్వతి నోటంబట ఎప్పుడు బోతాతా యని అనలు నూడు నాలుగు దినాలనుండీ వండుగ వస్తోన్నుం దన్నట్లుగా అనుకొంటూనే వున్నాడు మాధవరావు.

తనతో యిలాంటి ముఖ్య విషయాలు మాట్లాడేప్పుడల్లా పార్వతి సమయం, సందర్భం చూసితో మెళకువగా ప్రవర్తిస్తుంది. భార్య ఆశ్న నెయటంలోని ఆంతర్యాన్ని అతను అపనాచేసుకోలేకపోలేదు.

ఉత్సాహంతో పేపరు చదువుకుంటున్నమాధవరావు భార్య మాటలు పరధ్యానంగా విన్నట్లు నూ, "ఏమిటి? వండ గెప్పు డంటావా? పరి పద్నాలుగో తారీఖున కదూ!" అంటూ బుక్కుండా భార్య కళ్ళల్లోకి చూశాడు. భార్య ప్రశ్నలోకి మాడగానే మాధవరావు పెదాలు తుతో మెల్లిగా ముసి ముసిగా నవ్వుకున్నాయి. ప్రయత్నంమీద ఆణచుకున్నాడు.

పార్వతి తన కోరిక వెలుబుచ్చటానికి అనుకూల వాతావరణం అతని నవ్వులో ఏ ధ్వనులు సూచించేనో ఏమోగాని, యీసారి గారంగా భర్త దగ్గర జేరి అనునయంగా, "పోనీ ఏ తారీఖు అయితే లేంది! వండగ యింకా వారం పది దినాలుంది కుతుకుంటూ! అన్నయ్య దగ్గర్నుంచి యింద పుత్రతం వచ్చింది. అది చూసేంద గ్గర్నుంచి

"వండక్కి ఎప్పుడు వెడదామే అమ్మమ్మ టికి" అంటూ ఒకటే గోల" అంటూ కొడుకు రాంబాబుమీద నెపంవేసి తన ప్రాయాన్ని సూటిగా భర్తకు వెలుబుచ్చింది. కానీ మాధవరావు అంతకంటే గడుసుతనంగా భార్య కళ్ళల్లోకి లోతుగా చూస్తూ, "అంటే ఈ బాబుగాడి హంగామాయే గాని, దీంట్లో నా వండక్కి వెళ్లాలనే వుద్దేశం ప్రత్యేకించి ఏమీ కదా! అయితే ప్రతికాం పో! యిక బాబుని మాధానపరిచే బాధ్యత నాకు వదిలెయ్య"అంటూ స్వేచ్ఛ లేదన్నట్టుగా భార్యవైపు చూశాడు.

పార్వతి యీసారి భర్త కేసి దీనంగా, "కాదండీ! నాన్నగారు పెయింతర్వాత అన్నయ్య మనల్ని వండక్కి పిలవటం యిదే మొదటిసారి కదా! అందుకే నేనూ మా వండగ వెళ్లిన తర్వాత వాళ్ళ నాగుకి పుట్టిల్లు కూడా తీయిస్తున్నట్లు ప్రాశారు. అక్కడ్నుంచి, బావగార్లు, తప్పక వస్తున్నారని, మనల్ని కూడా తప్పక రావలసిందని రాసేడు. ఆ మ్మ నీ కూడా చాన్నాళ్ళయింది. ఏదో పిలిచినందుకు అయ్య లందరినీ చూసినట్టు వుంటుంది,వచ్చారు అనే బిందా తప్పుతుంది. బాబు కూడా వాళ్ళం పేరూ జ్ఞాపకం చేస్తుంటే ఎంతో సంబరపడుతున్నాడు వెడదామే అంటూ" అని పార్వతి తేలి అపేక్షగా అతని కళ్ళలోకి తృప్తికర సమాధానంకోసం ఎదురు చూచింది.

మాధవరావు భార్యని పుట్టింటికి "ఇప్పుడు వద్దు" అని చెప్పి సంపింపజేయటానికి ఏమీ కారణాలు లేవుగాని, యిలాంటి అవకాశం వచ్చినప్పుడు యిలా భార్యని "వద్దనెప్పు"లో ఆడిస్తుంటే అతనికి కడో వెలగాటం.

మాధవరావు అత్తారింటికి వండక్కి వెళ్ళి దు సంవత్సరాల్లైంది. మామగారు క్రింటలో నెలలు ముందు లోజిల్లాలో చనిపోయారు. అప్పటి నుండు మూపాలమండి ఆయన జబ్బుతోనే బాధపడుతుండటంవల్ల యీ రెండు సంవత్సరాలు కళ్ళు తమని వండక్కి పిలవలేదు.

కుడు పార్వతిని వెళ్ళాలేదనికి తన మామగారి పరిస్థితి ఏమంత బావుండలేదు. అంతకుముందు వరుసగా ముగ్గురు కూతుళ్ళకి మూడు నాలుగు వేలు చొప్పున కట్నాలు యిచ్చుకొని, తలో రెండెకరాల మాగాణి రాసిచ్చి మహా వైభవంగా పెళ్ళిచేసి మూడొంతుల భారం వదలించుకున్నారు. తరువాత ఆయన వ్యాపారం మందగించి వరుసగా మూడు సంవత్సరాలు కలవలో నష్ట పడ్డారు. చివరికి ఎదిగొచ్చిన పార్వతి పెళ్ళి మాత్రం వాళ్ళకి ఒక సమస్యగా తయారై కూర్చుంది.

ఈ సమయంలో పిల్ల నచ్చిందన్న కారణంగా తక్కువ కట్నమైనా ఆలోచించకుండా పార్వతిని చేసుకోవటానికి వప్పుకొన్నా వాళ్ళకి మాత్రం మాధవరావుసంబంధం తృప్తికరంగా కన్పించలేదు. దీని క్కారణం మాధవరావు మిగతా అల్లుళ్ళకు మల్లేడబ్బు లేనివాడు, డిగ్రీతోబాటు పెద్ద ఉద్యోగం లేనివాడూ అవటమే కారణంగా సూచించినా గత్యంతరంలేక అంగీకరించారు.

వెంకట్రావుగారి ఐదుగురి సంతానంలోనూ సుబ్బారావు జ్యేష్ఠుడు. తర్వాత ఆయనకి నుగ పిల్లలు లేరు. అతనికి కూడా నిక్షేపంలాంటి సంబంధం ఒకటి ఉన్నపూరు రాజమండ్రిలోనే వెదకి పెద్ద కట్నం పుచ్చుకొని మహా వైభవంగా పెళ్ళి చేశారు. తండ్రి చనిపోయేవరకూ సుబ్బారావు తను సొంత వ్యాపారం చూస్తూ నవ్వాడు. కానీ మొన్నటి సంవత్సరం మామగారు కూడా గుండె జబ్బుతో హఠాత్తుగా పోవడంతో అధికారం చేజిక్కి యిప్పు డత వొక స్థితిపరు డయ్యాడనే చెప్పాలి. అటు తండ్రి, యిటు మామగారుపోయిన కారణంచేత సుబ్బారావు యీ రెండు సంవత్సరాలు వండక్కి బోబట్టువు లెవర్నీ పిలవలేదు. ఈ సంవత్సరం అయినా పిలవకపోతే లోకం ఆడిపోసుకుంటుందని,ముఖ్యంగా అక్క వెళ్లాల్లు దెప్పి పొడుస్తారని భార్య నలహా తీసుకొని అందరికీ పుత్రలాలు ప్రాశాడు, ఓ ప్రక్క తల్లి వత్తిడి మీద...

పార్వతి భర్త కళ్ళల్లోకి ఆర్ద్రంగా చూసింది. "ఏమండీ మాట్లాడలేరు?" అన్నట్లుగా.

"మరి తప్పుతుందా! సరే నీవు వెళ్ళి త్వరగా వస్తావుగా?" అంటూ మాధవరావు భార్య కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు.

"మరి మీరు వస్తారు గదూ!" అని అడిగింది.

"నే నెందుకు లేస్తూ! పెద్ద డబ్బు, పెద్ద ఉద్యోగం లేనివాణ్ణి. ఎవరైనా ఆక్షేపణ చేస్తే నీకు తలవంపులుగా వుంటుంది" అంటూ వెటకారంగా భార్య వైపుకు చూసి నవ్వేడు మాధవరావు.

ఈ మాటలకు పార్వతి ఎంతో నొచ్చుకొని కళ్ళల్లో ఇళ్ళే నీళ్ళు నింపుకొంది. "అలా మాటలు అని నన్ను గుచ్చకపోతే ఒక్కసారిగా నా నీళ్ళ నులిమి పంపెయ్యండి. ఎప్పుడో ఏదో అనుకున్నారని యిప్పుడు నన్ను యిలా పరోక్షంగా హింసించే బదులు మీరు రాడానికి యిష్టం లేకపోతే నేను మాత్రం ఎందుకు వెడతాను? నేనూ వెళ్ళను" అంటూ పార్వతి పుట్టింటి తాలూకూ, అభిమానం దెబ్బతిని ముఖం ప్రక్కకు తిప్పుకొంది

బాబుని దబ్బున వళ్ళో కూర్చో బెట్టుకొంటూ. మాధవరావు నవ్వుగా నవ్వుతూ "అబ్బ! అంత కోపం అయితే ఎలా! ఏదో సరదా అన్నంతట్లో,.... చూడు! శలవు దొరికితే,తప్పక వస్తాను. మన ఉద్యోగం సంగతి నీకు తెలుసున్నదేగా!" అన్నాడు.

"ఎందుకు దొరకదు? రానాని వుంటే ఎలా వస్తారు. అహోరాత్రాలు పనిచేసినా సంవత్సరానికి మూడు రోజులు సెలవు అడిగితే యిచ్చినప్పుడు అలాంటి ఉద్యోగం ఎందుకు? శుభ్రంగా మానెయ్యండి" అంటూ పార్వతి గుప్పున భర్త ఉద్యోగం నిలువతీసి వేలు కొట్టినట్లు మాట్లాడింది.

మాధవరావు నవ్వుతూ, "భలేగా చెప్పావు! మా నాన్నగారు నీకు ఏదైనా వ్రాస్తేనా రాసిచ్చారా ఏంటీ వాకు తెలీకుండా! చెప్పు వుద్యోగానికి రిజైన్ పారేస్తా" అన్నాడు.

పార్వతి యింకొంచెం చిన్నబుచ్చుకొంది. "అంత తాహాతు వుంటే అలాగే యిచ్చేవారేమో! ఏదో వాళ్ళకు వున్నది అందరికీ యిచ్చినట్టే మన కీ యిచ్చారు. నాన్నగారు పోయేటప్పుడు అన్నయ్యతో ఉప్పారుగా! నెరవుగట్టున వున్న వల్లం రెండెకరాలూ వాకు పనుపు కుంకుమక్రింద యిచ్చి అన్నీ అనుకొన్న అన్నగారే—ఒక లక్షాధికారి అయిన అన్నగారే— తన్ను ఒక బిడవానా కిచ్చి జా గొంతు కోస్తున్నారని ఒక్కుడు జాలిపడిన అన్నగారే—తన కొక వెయ్యి రూపాయలు అప్పుగా యిచ్చలేకపోతే యింకెవ రున్నారు తన కీ లోకంలో? వేలమీద వడ్డీ వ్యాపారంచేస్తున్న వదిన దగ్గర వున్న విల్ల వందా,యాభై అంటే యీ వూళ్ళో నమ్మేవాళ్లు ఎవరైనా వున్నారా?

తన అన్న దబ్బు నర్సుబాటు చేయలేకపోయినందువల్ల కన్నరున్నన్న సానుభూతి వెనక దాగి వున్నదిఅవ్యాజానురాగంతో నిండిన హృదయమేనా? పార్వతి యీ ప్రశ్నకు సమాధానం పొందడానికి ఆగ్రహ ఆలస్యం పట్టలేదు.

"నీకు యివ్వాలనేవుంటే నేను అడిగింది నీకొక సమస్యే అన్నయ్యా! ఏదో లేనివాళ్ళం తీర్చలేమనో, తిరిగియివ్వరేమో నన్నో అభిప్రాయపడి వుంటావు. నీ కంత వాపై నమ్మకం కుదరకపోతే నాన్నగారు వాకు రాసిమ్మన్న రెండెకరాలూ నీ అప్పు తీరే వరకూ రాసి యివ్వకు. అణా పైసలతో నీ అప్పు వడ్డీతోసహా చెల్లించినవాడే నాన్నగారి మాట నిలబెడుదువు గానిలే"అంటూ పార్వతి యీసారి ఎంతో నిమ్మార్థంగా సుబ్బారావువైపు తిరిగి అనడంతో అతడు కొంతవరకు కంపించిపోయాడు. తను భార్య చేతుల్లో కీలుబొమ్మ అయినట్లుగా పార్వతి గ్రహించటంలో ఆలస్యం ఏమీ కాలేదని అభిప్రాయపడుతూ—!

"నీవు అలా నన్ను అపార్థం చేసుకొని మాట్లాడితే నీకు చెప్పలేను పార్వతీ! పై వాళ్ళను నమ్మగా లేనిది నిన్ను వరాయిదాన్నిగా చూసినట్లు మాట్లాడుతున్నావు. నీ కంత నమ్మకం లేకపోతే రెండు మూడు మాసాల పాటు ఆగు.అడవి నుంచి కలవ రాగానే అమ్మి నీ కెంత డబ్బు కావలిస్తే అంతా యిస్తా" సుబ్బారావు తెగించి తనలో ఉదారత దాగివుందని వ్యక్తపరుచుకున్నాడు.

"ఏమి లాభం! అంతవరకూ ఆ పొమ్మట ఖాళీగా వుండిపోతుందని నమ్మకం ఏంటి? అంతా నా అదృష్టమేలే! ఎవరో చెప్పినట్లు ఎవరి ఖర్మకు ఎవరు బాధ్యులు? సరే వస్తా" పార్వతి తల ఎత్తయినా చూడకుండానే అక్కడనుండి లేచి నెమ్మదిగా మేడ మెట్లు దిగి క్రిందికి వెళ్ళిపోయింది.

* * * *

మరునాడు వండ గడగా మాధవరావు దిగాడు. సుబ్బారావు పెద బావగారు తప్ప మిగతా యిద్దరు బావలూ కూడా ఆ లోకే వచ్చారు. ఇల్లంతా సందడిగా వుంది. బాలాకాలానికి మళ్ళీ రమణమ్మగారు కూతుళ్ళు, అల్లుళ్ళు, మనమలు, మనమరాండ్రందరినీ కళ్ళారా చూసినందుకు ఆవిడకి కడుపు నిండినట్లయింది. కానీ పార్వతి గురించి ఒక ప్రక్క విచారంతో, వేదనతో బాధపడుతుంది. తను కొడుకుతో ఏ విషయం మాట్లాడా అన్నా కన్ను బుమ్ను లాడ్డాడు. అందుకు జడిసే తను ఏ కన్ను సుఖమన్నా కొడుక్కి చెప్పుకోడానికి జంకుతుంది. భర్త పోయింతర్వాత తను పూర్తిగా ఆ యింట్లో స్వాతంత్ర్యం కోల్పోయింది. అప్పుడప్పుడూ వెడుకటి దినాలను తలచుకొని ఆమె లోలోన కుమిలిపోతుంటుంది.

సాయంకాలం మాధవరావు టి త్రాగి గదిలో ఏదో పేపరు తిరగేస్తూ పార్వతిని మాటల మధ్య అడిగాడు "డబ్బు విషయం ఏమైనా మాట్లాడావా మీ అన్నగారితో?" నని.

మాధవరావుకి ప్రతికతో తారాబలం మీద నమ్మకం లేకపోయినా ఆ రోజు ఎందుకో వారఫలాలు చూడ బుద్ధి పుట్టింది. మిత్రులవల్ల డబ్బు సర్దుబాటు, మనఃకలతలు, బంధు విరోధం.... యింకా ఏ దేదో వుంది. అక్కడ్నుండి పార్వతి అడగటం, ఏమి జరక్కపోవటం అంటూ సుందరరావు కొంటూనే తన సంతృప్తికోసం భార్యని అడిగేయకుండా వుండలేకపోయాడు.

పార్వతి ముఖం యీ ప్రశ్నకు వెలవెలబోయింది. తను డబ్బు తెచ్చే విషయం గురించి భర్తకు చెప్పకపోవడం పార్వతికి ఈ విషయం గురించి తిరిగి తను యీ వార్త ఎలా చెప్పాలో ఆమెకు తోచలేదు. పార్వతి భర్త వైపు సూటిగా చూడ లేకపోయింది. "అడిగాను. ఎప్పుడో రెండుమూడు మాసాలు ఆగితే కలవ అమ్మి యిస్తాడట. ప్రస్తుతం తనే నాకా పాట్లూ పడుతున్నట్లు అంటాడు. ఏమైనా యిచ్చే వుద్దేశమే వున్నట్లు కన్పించలేదు" బాధగా చెప్పుకొంది పార్వతి.

మాధవరావు మరేమీ మాట్లాడలేదు. తన నమ్మకం, తన ఆశలు, తను పూహించిన భవిష్యత్తు అంతా తారుమారైపోయి తలక్రిందులైంది. అతనికి తల తిరిగినట్లయింది. "అలా పోయి వస్తా" నంటూ కాస్సేపటికి బరువుగా లేచి వీధివైపు నడిచాడు.

ఆ వేళే వండుగ. ఉదయం మాధవరావు మిగతా తోడల్లుళ్ళతో కాస్సేపు అలా తిరిగి తిరిగి వచ్చాడు. వచ్చేటప్పుడు బజారులో ఆతడి మేనమామ కన్పించాడు. "ఏవిలోయ్! మాధవా! ఎప్పు డొచ్చావ్?" అంటూ పలకరించాడు.

బదేళ్ళక్రితం రాజమండ్రిలో తను కాలేజీ చదువుకోసం కొవ్వూరులో వుండే మేనమామదగ్గర తను వచ్చి రోజూ కొవ్వూరునుంచి రాజమండ్రి సీజన్ టిక్కట్టుమీద వెళ్ళి కాలేజీలో రెండేళ్ళు చదివాడు. తనంటే మేనమామ బాలా అభిమానం కూపుతాడు అప్పుడూ ఇప్పుడూ! తనకి ఉద్యోగం కూడా ఆయనే యిప్పించాడు. మాధవరావు మరునాడు కొవ్వూరు వెళ్ళి మేనమామను చూడా లనుకున్నాడు. కానీ ఆయనే బజారులో సామాను కొంటూ కన్పించాడు. ఇద్దరూ కాస్సేపు మంచి చెడ్డలు మాట్లాడుకొన్న తర్వాత, "రేపు ఒకసారి ఆలారా" అంటూ ఆయన వెళ్ళిపోయాడు.

* * * *

ఆ వేళ సుబ్బులు, పార్వతి, కామాక్షి బాబ్బావరూ సభగా వడ్డించుకోలేదు. బాబు అయితే నసిమిరా అన్నాడు. పార్వతి గురించి, ఆమె కొడుకు గురించి అందరూ తలో వ్యాఖ్యానం చేసి గుస గుస లాడుకున్నారు. మాధవరావు, డాక్టర్ భోంచేసి ఇద్దరూ సినిమాకి వెళ్ళిపోయారు.

ఉదయం మాధవరావు కాఫీ తాగిన తర్వాత కొవ్వూరులో మేనమామగా రింటికి వెళ్ళి అలా ఏలూరు వెడతానని, సెలవు యివ్వలేదని తప్పని సరిగా బయలుదేరాడు.

పార్వతికి భర్త హఠాత్తుగా ప్రయాణం కావడం ఆమెను నిర్ఘాంత పర్చింది. కామాక్షి, సుబ్బులు ఆడిన మాటలే భర్తకు కష్టం కల్గించాయని ఆమె భావించింది. తను కూడా వుండటానికి మనస్కరించలేదు. "అయితే నేనూ వస్తా" నంటూ పార్వతి సిద్ధమైంది.

మాధవరావు బావుందనని,నాగుపుట్టు వెంట్రుకలు తీసిందాకా వుండి తరువాత రమ్మనమని చెప్పి వెళ్ళిపోయాడు.

తండ్రి ప్రయాణమవుతుంటే బాబు కూడా వస్తా నంటూ వెంటబడ్డాడు. కానీ ఎలాగో నచ్చజెప్పి వూరడించాడు మాధవరావు. మిగతా అల్లుళ్ళిద్దరు ఆ మధ్యాహ్నం బండికే వెళ్ళిపోయారు.

ఇల్లు అప్పుడే కళతప్పి వెలవెలబోయినట్లు ఇంట్లో నివారంతా ఎవరికుట్టుకు వాళ్ళు భావించుకొన్నారు. బాబు మళ్ళీ పిల్లలతో కలిసి ఆడుకోడానికి పోలేదు. పార్వతి భర్త వెళ్ళాక వంట గది లోకి వెళ్ళింది. సుబ్బులు "నేను చేస్తాలే" అంటూ తోసేసింది

గ్రహస్థితి:

సర్వప్రభరలో కేతువు, కన్యలో గురువు, వృశ్చికంలో శని, రాహువులు, ధనస్సులో బుధ, రాహువులు, సూర్యుడు 13 వ తేదీ రాత్రి 9—30 గంటలవరకు ధనుస్సులో, తరువాత మకరంలో, కుజుడు 17 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలవరకు మీనంలో తరువాత మేషంలో, చంద్రుడు వృషభ, మిథున, కర్కాటక, సింహాలలో.

* * * *

బంగారు ధర వారం ఆరంభంనుంచి 16 వ తేదీవరకు మందీ, 17 వ తేదీనుంచి క్రమంగా తేజ్.

వేరుశనగ వప్పు, నూనె ధరలు 14, 15, 16 తేదీలలో తేజీ, 17 వ తేదీన మందీ, తిరిగి 18 వ తేదీన తేజీ. 19 వ తేదీన మందీ.

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారంలో అకస్మాత్తుగా చాలామంచి మార్పులు కనబడుతవి. ఎన్నో రోజులనుంచి ఒక కుదురుబాటుకు రాని పెద్ద చిక్కు సమస్యలు ఈ వారం ఆరంభంనుంచి మీ తలోచనల ప్రకారం ఒక తాత్కానికి వస్తవి ఇతరులకు మీరు చేసిన వాగ్దానాలను కొరత లేకుండా చెల్లించుకొని, మీ గౌరవ ప్రతిష్ఠలను వృద్ధి చేసుకొంటారు. మీ ఉద్యోగ, వ్యాపారాలలో ఈ వారం హోదా పెరుగుతుంది. దానితోపాటు డబ్బు రాబడికూడా పెరుగుతుంది. సహాయంచేసే ఆప్తుల సంఖ్య మీ ఉత్తరువులకోసం ఎదురుచూచే నౌకరుల సంఖ్య పెరుగుతుంది. కోర్టు వ్యవహారాలలో అధికారుల వల్ల అనుకూలత కలుగుతుంది పిల్లల శుభకార్యాల విషయాలలో అణగిపోయిన చికాకులు తిరిగి తలయెత్తే సూచనలు ఉన్నవి. 18, 19 తేదీలలో ఆస్తియం, కుటుంబంలో పుణ్యకార్యాలు.

వృషభం : [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం మీ మనస్సుకు విశ్రాంతి చిక్కుతుంది. చాలా రోజులనుంచి మీకు సహాయం చేయలేకుండా ఉన్న ఆప్తులు ఈ వారం అవసరమైన రీతిగా సహాయం చేస్తారు. పిల్లల శుభ కార్యపు భారం తీరే అవకాశాలు ఏర్పడుతవి. డబ్బు విషయంలో ఈ వారం బాగా యోగదాయకంగా వుంటుంది. ఇతరుల చేతులలో మునిగిపోతుంది అని అనుకొన్న డబ్బు, ఆస్తి, కార్య స్థానాలు మొదలయినవని వాటికి సంబంధించిన రాబడి ఫలితం ఈ వారపు శ్రమ ఎక్కువ లేకుండానే చేతిలోకివస్తవి. వృత్తి, ఉద్యోగాలలో ఈ వారం ప్రోత్సాహకరమైన మార్పులు వస్తవి. పిల్లల క్షేమ, శుభవృద్ధి ఆలోచనలు కార్యరూపం పొందుతవి. 14, 15 తేదీలలో డబ్బు రాబడి, ప్రయాణాలు.

మిథునం : [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర. పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం డబ్బు రాబడి, శుభ సంతోష కార్య నిర్వహణ మొదలయిన సందర్భాలలో ఈ వారం కనబడుతున్నవి. కొన్ని రోజుల క్రిందట ఆగిపోయిన చికాకులు తిరిగి ఈవారంలో కొత్త చిగురు తొడిగేసూచనలు కనబడుతున్నవి. ఈ సందర్భంలో మీరు ఎంత పోర్సు, చాకచక్యము చూపిస్తే అంత మించిది కొందరు నిమ్మలము తెచ్చగొట్టి ఉద్దేశాలకు అవకాశాలు కల్పించవచ్చు కాని, ప్రశాంత విచారణతో విషమ పరిణామాలు రాకుండా చూచుకొనటం అవసరం. తొందరపడి పోర్టు కచ్చేరీలకు పోవద్దు మీ ధైర్యం, దీక్షవల్ల ఈ వారంమీ గౌరవాన్ని కాపాడుకొన గలుగుతారు ఉద్యోగంలోఅసాధ్యం ఎక్కువ వ్యాపారంలో ఈ వారం బాగా లాభకరంగా వుంటుంది. స్థిరాస్తి ప్రయత్నాలు నెరవేరవు. పాడి పశువులవల్ల, ఆడంబరపు పనులవల్ల ఈ వారం డబ్బు ఖర్చు ఎక్కువ. 17, , 18, 19 తేదీలలో మనస్సుకు చికాకులు కలిగించే వివాదాలు; అనారోగ్యం, దూర గ్రామాల నుంచి అనుకూల వార్త.

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారం కూడా బాగా అనుకూలంగా వుంటుంది మీప్రయత్నాలుఅన్నీ చాలావరకు ఫలితాన్నిస్తవి మీ మాట గౌరవాధికారాలతో చలామణి అవుతుంది. మీ డబ్బు రాబడి పెరగటానికి కావలసిన ప్రయత్నాలు కార్యరూపం పొంది, ఒక నిర్ణీతమైన దారి ఏర్పడుతుంది. తొందరగా పూర్తి చేసుకుని రాదలచి చేసిన ఒక ప్రయాణంలో పనులు పూర్తిగాక చిక్కు పడతారు. స్థిరాస్తి విషయంలో మీరు యింతకుముందు పెట్టిన ఖర్చులు చాలక, తిరిగి యింకా కొంత డబ్బును, పెట్టబడి పెట్టవలసి వస్తుంది అయితే, ముందు ముందు మీరు పెట్టిన ఖర్చులకు తగిన ఫలితం లభిస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో ఈ వారం శ్రమ,గౌరవం పెరుగుతవి. దూరమందున్న ఆప్తులు యిప్పుడు యింటికి వస్తారు. పిల్లలవల్ల సంతోష, సౌఖ్యాలు అనుభవిస్తారు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. 18, 19 తేదీలలో ప్రయాణాలు; అనారోగ్యం: తగాదాల వల్ల డబ్బు రాబడి.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి, 147/11 డి. బాలాజీనగర్, రాయపేట—14.

తారాబలం-చంద్రబలం

1957 జనవరి 13 వ తేదీ ఆదివారంనుంచి జనవరి 19 వ తేదీ శనివారంవరకు

ఏమీ లోటు ఉండదు పెద్ద హోదాలతోని అధికారులు మొదలయినవారు మీరు కోరకుండానే శ్రమను భరించి, దూరపు ప్రయాణాలు చేసి, డబ్బు ఖర్చుపెట్టి ఎంతో సహాయం చేస్తారు. భూములు, మిమనులు మొదలయిన వాటి సంబంధంలో యింతకుముందు తల ఎత్తిన పేచీలు ఒక తీర్మానానికి వస్తవి. పిల్లల శుభ కార్యాలు ఈ వారమేనెరవేరకపోయినా, నేరవేరగల స్థితికి వస్తవి. ఉద్యోగంలో బాధ్యత, శ్రమ ఎక్కువ అవుతవి. అయితే, దానికి తగినట్లు గౌరవం, ధనం పెరుగుతవి. వ్యాపారంలో ప్రయాణాలవల్ల అనుకూలత, మనస్సు కలిసిన భాగస్తులవల్ల విజయం లభిస్తవి. వారం ప్రారంభంలో మోసగాండ్రవల్ల కొద్దిగా అపకారం జరుగుతుంది. 15, 16, 17 తేదీలలో అనారోగ్యం, తగాదాలు.

కర్కాటకం : [పునర్వసు 4 వ పాదం, పుష్య మి, ఆశ్లేష]

అవకాశాలకు అందుబాటులో లేని పనులను సాధించాలని తాపత్రయ పడటంవల్ల మనస్సుకు అశాంతి తప్ప యింకేమీ ప్రయోజనం వుండదు. ఈ వారం మీకు అవసరమయినంత డబ్బు సమకూరదు. ఈ సంబంధంలో మిత్రులతో వివాదపడవలసిన అవసరాలు కూడా ఏర్పడుతవి. ఈ చికాకుల మూలంగా మీ మీద ఆదరంతోవుండే స్వజనంమీద కూడా మీకు చిరాకు వస్తుంది మీరు మీకు సహాయంచేసే వారిపైన కూడా నమ్మకం వుంచలేరు. అయితే, యిన్ని ప్రతికూల పరిస్థితులలోను మీ ఉద్యోగ, వ్యాపారాలలో కొంత పెరుగుదల కనబడుతుంది. స్థిరాస్తిని గురించి తగాదాలు వస్తవి. పిల్లలను గురించిన ఆందోళన ఏర్పడుతుంది. 13, 14 తేదీలలో దుర్వార్తలు, డబ్బు రాబడికి ఆటంకాలు, తగాదాటు.

సింహం : [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం బాగా అనుకూలంగా వుంటుంది, ధనార్జన విషయమై మీరు చేసే ప్రయత్నాలు అన్నీ చాలా బాగా కలిసివస్తవి. ఈ వారం కొత్త స్నేహితులను సంపాదించుకొంటారు. ఈ స్నేహితులవల్ల కొద్ది రోజులలో చాలా అనుకూలత ఏర్పడుతుంది. మీరు చాలా రోజులనుంచి ఆలోచనలలో వున్న పెద్ద ప్రయాణాలు ఈ వారం ఒక రూపానికి వస్తవి. ఈవారం స్థిరాస్తిని,విలువగల వస్తువులను సంపాదించుకొన గలుగుతారు. పుణ్యకార్యాలు; వరోపకారం. చేస్తారు. పిల్లల శుభకార్యాలు నెరవేరుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో హోదా, గౌరవాలు పెరుగుతవి. గౌరవ పదవులు లభిస్తవి. 16, 17 తేదీలలో ఖర్చులు ఎక్కువ, ప్రయాణాలు.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఈ వారం వ్యవహార విషయాలలో చాలా అనుకూలంగావుంటుంది. చాలారోజులనుంచి ఎక్కడో మూలపడివున్న మీ వ్యవహార పత్రాలు ఈ వారం కార్యరంగంలోకి వస్తవి. ఒకప్పుడు మీ మనస్సుకు చాలని మనుష్యులే యిప్పుడు మీకు సహాయం చేస్తారు. పెద్ద స్థితులలోని అధికారులు మీరు కోరకుండానే మీకు అనుకూలం చేస్తారు. ఈ వారపే శ్రమతో దూరపు ప్రయాణాలు చేయటం జరుగుతుంది. ఈ ప్రయాణాల సమయంలో గాయాలు తగలటం, తగాదాలు రేగటం, డబ్బు వ్యర్థంగా ఖర్చు కావటం జరిగే సూచన లున్నవి. అయితే మీరు కొంత జాగ్రత్తగా వుంటే పెద్ద యిబ్బందులు రావు. ఉద్యోగ, వ్యాపారాలలో ఈ వారం మీరు చేసే ప్రయత్నాలవల్ల రాబోయే రెండు వారాలలో లాభం కనబడుతుంది. 14, 15 తేదీ లలో నష్టాన సవావాసం, పుణ్యకార్యాలు, అనారోగ్యం.

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం అంతగా ప్రోత్సాహకరంగా వుండదు. ప్రతి ప్రయత్నానికీ అడ్డంకులు ఎక్కువగా కనబడుతవి. మీరు ఎదురు చూచిన సహాయం అందదు. ఒక అధికార పదవున్నవారు మీ మాట మన్నించి తనంతో ఒక వ్యవహార సందర్భంలో సహాయం చేస్తాడు. ఈ వారం ఎక్కువ బాధ్యతలో కూడిన పనులను పైనపెట్టుకొని అన్నిటిని తృప్తికరంగాక నెరవేర్చటానికి విశ్రాంతి, డబ్బు అందుబాటులో చికాకు పడతారు. వృత్తి, వ్యాపారాలలో ఈ వారం కొన్ని లాభ సూచనలు కనబడుతవి. అయితే, ఈ సూచనలు కార్యరూపం పొంది, ఫలితం చేతికి రావటానికి యింకా కొన్ని రోజులు పట్టుతవి. స్థిరాస్తి లావాదేవీలు ఈవారాంతంలో సక్రమంగా పూర్తి అవుతవి. 18, 19 తేదీలలో ధనలాభం; వ్యవహారాలలో జయం.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

గడచిన వారంకన్నా ఈ వారం యింకా కొంత ప్రోత్సాహకరంగా వుంటుంది. డబ్బుకు సంబంధించిన చిక్కులు తగ్గుతవి. స్థిరాస్తిని కొనటం, వాహనాలు, ఆవులు మొదలయినవి కొనటం జరుగుతుంది. పిల్లల శుభకార్యాల ప్రయత్నాలు మీరు తలచినదానికన్నా ఎక్కువ తృప్తికరంగా నెరవేరేటట్లు కనబడుతుంది. కోర్టు కచేరీ వ్యవహారాలలో జయం లభిస్తుంది. చిక్కులు చిక్కుకుపోయిన డబ్బు, ఆస్తి మొదలయినవి ఈ వారం చివర రోజులలో మీ చేతికి వస్తవి. ఆరోగ్యం విషయంలో ఈ వారంనుంచి యింకొన్ని రోజులదాకా హుషారుగా వుండవలసిన సూచనలు కనబడుతున్నవి. 16, 17 తేదీలలో సాటివారితో గౌరవ వృద్ధి; డబ్బు రాబడి; పుణ్య కార్యాలను గురించి ప్రయాణాలు.

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం మీరు ప్రతి పనిలోను ప్రవేశించబోయేముందు, దానికి కావలసిన డబ్బు, దానిలో భరించవలసిన కష్ట నష్టాలు—వీటినిగురించి బాగా ఆలోచించి ప్రవేశించటం మంచిది. ఈ వారం మీ గ్రహబలం ప్రకారం డబ్బును గురించి కొంత యిబ్బంది పడవలసినట్టే సూచనలు కనబడుతున్నవి. ఈ వారం మీరు, మీ మనస్సును కట్టుబాటులో మొత్తానికి అనుకు యింకా యిబ్బందిమీద అ, సుబ్బారావు కవరు విప్పి చదరంటా చదివాడు. దానిలో మాధవరావు కొప్పూరులో మేనమామగారింటికి వెళ్ళి తన వుద్యోగం సంగతి చెప్పి వెయ్యి రూపాయలు అప్పు అడిగినట్లు, ఆయన అడిగిన వెంటనే సంతోషంగా యిచ్చినట్లు అందులో వుంది సుబ్బారావుకి బీరువాలో దాచివున్న వెయ్యి రూపాయల నోట్ల బాపతో యిప్పు డతనికి అర్థమైంది. ఆయితే తన రెండు వేలూ ఎవరు తీసినట్టు?

మాధవరావు కూడా నిర్దోషని తెలిసిన తర్వాత సుబ్బారావు తన మీద తానే బాధపడిపోయి గోందుమీదికి మరలింది.

ఓ వారం దినాలు గడిచింది మాధవరావు అప్పుట్నుంచీ యింటికి రాలేదు భర్త ఎక్కడికెళ్ళిందీ, ఎక్కడ వుంటున్నదీ తెలీక పార్వతి దిగులుతో సగం అయింది. రాంబాబు పూర్తిగా తండ్రిమీద బెంగ పెట్టుకోకపోయినా, తల్లి విచారంగా కూర్చొని మధ్య మధ్య కంట తడి పెట్టుకోవటం చూసి తను కొంచెం బెంగపడ్డాడు.

మనూరు మధ్యాహ్నం వస్తేందు గంటలవేళ వీధి తలుపు ఎవరో కొట్టినట్లయితే పార్వతి ఆత్రంగా వెళ్ళి తలుపు తీసింది.

వీధి గుమ్మంముందు ఏదో టాక్సీ ఆగివుంది. దాంట్లోనుంచి యిద్దరు యువకులు మాధవరావునుసాయం పట్టి లోపలకుతీసుకొన్నారు.అతని వళ్ళంతాజ్వరంతోకాలిపోతూంది. పూర్తిగా స్పృహతప్పి వున్నాడు. భర్త పరిస్థితి చూసేసరికి పార్వతి దుఃఖం పొంగుకొచ్చింది. ఆమెకు ఏమీ అర్థం కాలేదు. కంగారుగా వచ్చినవరసి సాయంపట్టి నెమ్మదిగా భర్తని మంచంమీద పడుకోబెట్టింది

ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత కాస్సేపటికల్లా తెలివి వస్తుందని చెప్పి అంతవరకూ కని పెట్టుకొని వుండడం అవసరమని డాక్టర్ చెప్పి వెళ్ళిపోయాడు

పార్వతి భర్త మంచం ప్రక్కనే కూర్చుంది బాబు తల్లి పళ్ళో కూర్చొని ఆమె గెడ్డం తన వైపుకి త్రిప్పి కళ్ళల్లోకి చూస్తూ "అమ్మా! ఎందుకే ఏడుస్తున్నావు? నాన్నగారికి ఇందీనను చేసావా?" అంటూ ఆమాయకంగా అడిగాడు.

పార్వతి బాబుకేసి చూసి అవునన్నట్లు తల వూపింది. ఇంతట్లోనే "మాధవరావుగారూ!" అంటూ పోస్టుమేన్ కేక విన్పించేసరికి బాబు పరిగెత్తుకు వెళ్ళాడు.

"కొప్పూరునుండి మాధవరావుకి ఆయన మేనమామగారు వ్రాసిన వుత్తరం అది. ఉద్యోగంకోసం తనిచ్చిన వెయ్యి రూపాయలూ వుపయోగపడింది, లేనిదీ ఏ సంగతీ యింతవరకూ వ్రాయలేదుకాబట్టి, వుద్యోగవిషయం ఏమైంది అంటూ ఆయన అందులో వ్రాశారు.

పార్వతి వుత్తరం చూసి కొయ్యిఅయిపోయింది. అయితే భర్త మేనమామ దగ్గరకు వెడతానని బయలుదేరింది డబ్బు కోసమా? బీరువాలోని వెయ్యి మేనమామగారు యిచ్చినదే అయి వుండాలి. మరి యీ రెండు వేలూ??....

మాధవరావు మెల్లిగా కదిలాడు. భారంగా కళ్ళు తెరచి చూశాడు. ఎదురుగుండా పార్వతి ఆతని మంచం ప్రక్కనే కూర్చొని ఆతని కళ్ళల్లోకి చూసింది. ఆమె కళ్ళల్లో నీళ్ళు నిండినయ్.

మాధవరావు చుట్టూటా ఓసారి కలియజూశాడు.

"నే నిక్కడికి ఎలా వచ్చాను! ఎవరు తీసుకు వచ్చారు నన్ను!!" మాధవరావు పార్వతి వంక ప్రశ్నార్థకంగా చూశాడు. పార్వ తేమీ సమాధానం చెప్పకుండానే భర్త కళ్ళల్లోకి చూసింది.

"నన్ను క్షమించు నువ్వు నిర్దోషివి. నే నిన్ను దొంగ విచారిస్తున్నాను. నిన్ను అపార్థం చేసుకున్నాను. మీరు ఊర వుత్తరం ఏమి జరిగిందో నీకే బోధ పడుతుంది." అంటూ పార్వతికి మాధవరావు జేబులోంచి వుత్తరం తీసి అందించాడు.

పార్వతి కాగితం విప్పి చూసింది.

ప్రియమైన బావ మాధవరావుగారికి, చెల్లెలు పార్వతికి సుబ్బారావు వ్రాయునది—మి మ్మల్ని నిష్కారణంగా అనుమానించాను. పోయిన రెండు వేలూ మా బావమర్ది గోవిందు తీశాడని తెలిసింది. మూడు రోజుల క్రిందటే అతను వాళ్ళ అక్కతో గొడవ పెట్టుకొని వాళ్ళ తాతగారి వూరు పారిపోతున్నానని బెదిరించి వెళ్ళిపోయాడు. కాని నిన్నటి రోజున అతన్ని పోలీసులు మద్రాసులో స్టుడియో చుట్టూ తిరుగుతుండగా అనుమానించి, నాకు ట్రంక్ కాల్ చేశారు. అతని దగ్గర ఓ వంద తక్కువగా రెండు వేలూ వున్నాయని తెలిసింది. మిమ్మల్ని అపార్థం చేసుకున్నందుకు నన్ను మన్నిస్తారని నమ్ముతున్నాను. మీ రెండు వేలూ యీ ఇన్సూర్ కవరులో వున్నాయి. దీనితో బాటు నాన్నగారిమాట ప్రకారం రెం డేకరల భూమి తాలూకు దస్తావేజులు కూడా యీ కవరులోనే పెట్టి పంపిస్తున్నాను. జరిగిం దేదో యిక జరిగిపోయింది. పాత విషయాలు మనస్సులో పెట్టుకోకుండా, యిప్పటికే నేను పశ్చాత్తాపంతో కుమిలి కృశిస్తున్నానని మీరు నమ్మగల్గితే, జరిగిన తప్పుకు నన్ను క్షమించాలనే మీకు వున్నట్లయితే మీ యిరువురూ ఎప్పటిలాగే రేపటి ఉగాది పండక్కి తప్పక వస్తారని భావిస్తా.."

పార్వతి భర్త కళ్ళల్లోకి చూసింది. ఇద్దరూ నవ్వుకొనేసరికి రాంబాబు కూడా వాళ్ళతోబాటు నవ్వు ఇకిలిస్తూ కిలకిలా నవ్వేశాడు. వాళ్ళను కౌగిలి తనకూ అర్థమైపోయినట్లుగా!"

రేడియో ధార్మిక శక్తి

న్యూయార్క్, జనవరి 10—రేడియో ధార్మిక శక్తికి యువకులు తట్టుకోగలుగుతారని, ఇక వయసు వచ్చిన కొద్దీ తట్టుకోలేకపోతారని రోచెస్టర్ అణుశక్తి పరిశోధన సంఘం డైరెక్టర్ డాక్టర్ హెన్రీ పి. బ్లయర్ నేడు తెలియజేశాడు. వృద్ధులు రేడియో ధార్మిక శక్తికి అసలే తట్టుకోలేరని చెప్పాడు.

జీతాలు తీసుకోడానికి చెక్కులి పోస్టల్ ఉద్యోగుల నిరాకరణ

చెక్కలి, జనవరి —భారత జాతీయ తంతి తపాలా ఫెడరేషన్ (న్యూ ఢిల్లీ) వారి ఆదేశాను సారం స్థానిక సెలెక్షన్ గ్రేడ్ తంతి తపాలా కార్యాలయ సిబ్బంది తమ డిసెంబర్‌నెల జీతాలు తీసుకోడానికి నిరాకరించారు.

రేడియో

(జనవరి 14, సోమవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉదయం 5-30 సుప్రభాతం; 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిగీతావళి — బి. ఉమామహేశ్వరరావు, బృందం; 7-0 (తె. వా); 7-15 సంగీతశిక్షణ; 7-30 (మ్యూ. శ); 8-0 (ఆ. వా), 8-15 నల్లపి: నేదునూరి కృష్ణమూర్తి, ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ ఎ. రామస్వామి (వ), డి. రామమోహన్ (మృ), ఎ. గోపాలం (మటం), నిడుమోలు రాఘవయ్య (కంజిరా); మధ్యాహ్నం: 12-30 అంబటి పూడి శ్రీరామమూర్తి (వ); 1-0 (మ్యూ.శ), 1-30 (శ); 1-40 (హిం.తె.వా); 2-0 (మ్యూ. శ); 2-15 సంక్రాంతి: వినోదకార్యక్రమం—నిర్వహణ: రజని, ప్రయాగ; సాయంత్రం: 5-0 పిల్లల ఉత్సవము - భోగి పండుగ: పాట; జల్లారు ఉండా నాటిక; బాల పద్మదుడు: నాటిక; పంటలచ్చి: జనపద రూపకం; పండుగపాప; పాట; ఇందు పాల్గొనువారు: బాలప్రకాశ్ సంఘం; ఆరుగొలను; బాలానందా కేంద్రము, గుంటూరు, బాలరాజ్యం, విజయవాడ; 5-30 అంబటిపూడి శ్రీరామమూర్తి (వ), 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-30 గానుల కార్యక్రమం - హరికథా కాలక్షేపం: ప్రయాగ నంగేశ్వరశాస్త్రి; 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం - హరికథా కాలక్షేపం (రెండవభాగం); 7-30 గాత సంగీతం; 9-0 (ఆం.వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 తాళవాద్యకచేరీ; 10-15 వోలేటి వెంకటేశ్వర్లు — ఎ. ఐ. ఆర్. వాద్య బృందం నవీ; 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ): 319.1 మీటర్లలో ఉ 6-50 ప్రాగతం; 7-0 వాద్యసమ్మేళనము; 7-30 వాద్యగోష్ఠి (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 12-0 కె. ఆర్: గణపతి (వీ), టి. బాలసుబ్బరాయలు (వ), కల్పాతి ఎ. రామనాథన్ (మృ); 2-10 విరామ సంగీతం; 2-15 సంక్రాంతి వినోద కార్యక్రమం (విజయవాడనుండి రిలే); సాయంత్రం: 5-0 డి. కె. పట్టమ్మాళ్ (గా), వి. త్యాగరాజన్ (వ), పాంఘాట్ కె. కుంజుమణి (మృ), కె. ఎమ్. వైద్యనాథన్ (మటం); 6-15 డి. కె. పట్టమ్మాళ్ (గా). 7-30 తంజావూర్ కె. పి. శివానందమీనాక్షి, పి. ఆర్. శారదా (వీ); 9-30 భక్తితైత్తిరీయ: రంగస్థలనాటకం -రచన; నిర్వహణ: ఆచార్య ఆత్రేయ; 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (శ); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (శ); 1-30 (ఆం. హిం. తె. వా); సాయంత్రం: 5-0 (శ); 5-30 (మ్యూ. శ); 5-50 స్థానిక ప్రకటనలు,వాతావరణం,వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-0 (ఆం.వా); 9-15 (మ్యూ. శ); 9-30 కె. వి. సుందరాంబాళ్ (గా), కె. పి. త్యాగరాజన్ (వ), తంజావూర్ టి. పి. వాగరాజన్ (మృ). ఉమయాళ్‌పురం కె. విశ్వనాథ అయ్యర్ (మటం), ఉడుమలైపేట జి. మారిముత్తుపిళ్లై (కంజిరా); 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ 6-50 (శ); 7-0 (తె. వా), 7-15 కార్యక్రమ వివరణ — భక్తిగీతాలు: పి. హెచ్. రామరాజు, బృందం, వి. త్రిపురి, బృందం; 8-0 (ఆం. హిం. వా); 8-30 (మ్యూ. శ); మధ్యాహ్నం: 12-30 (మ్యూ. శ); 1-0 (మ్యూ. శ); 1-50 (తె. వా); 3-45 పాఠశాలలకు (హిం. ఉ); సాయంత్రం: 5-30 సం. విశ్వం: గీతావళి; 5-45 స్థానిక ప్రకటనలు; 5-45 కర్ణాటక సంగీతపాఠం; 6-0 మాంతి పద్మనాభరావు; 6-30 గ్రామసీమ — అమర కావ్యములు: ఉత్తర రామచరితం (భవభూతి) వసంగం; గీతావళి: వి. విశ్వం; పాత్రలు, అభిప్రాయాలు, జరుగుచరలు, వాతావరణం;

(మిగతా రేడియో కాలంలో)

(శ్రీ వ కాలం తరువాయి)

(మ్యూ. శ); 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—ప్రసారిక: వి. విశ్వం; 7-30 రెండవ ప్రణాళికలో ఉద్యోగావకాశాలు: ఉద్యోగులు, జనాభా—సమస్యలు; 7-45 సూర్తి పద్మనాభరావు; 8-15 (మ్యూ. శ); 8 30 పిక్ నిక్ పాటలు; తన్నా; 8-45 (మ్యూ. శ); 9-0 ఆ. ఉ. వా); 9 30 రంగస్థల సంబంధాలు; 11—0 ప్రసార సమాప్తి.

మెకానికల్ రబ్బర్ సరుకులకు

మా ప్రత్యేక రకములనే అడగండి

- రబ్బర్ హోసులు
- ట్రాన్స్‌మిషన్ బెల్టింగ్
- ఇన్‌సర్షన్ షీటింగ్
- సాలిడ్ షీటింగ్

మరియు

- ఎబొనైట్ షీట్లు

నేషనల్ రబ్బర్

మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా-13.

బ్రాంచి: 3/28, మూకర్ నల్లముత్తు వీధి, మద్రాసు-1.

కిరణలిథోస్టోల్

మహాకవి బెల్లెమెడు

సూర్యకిరణములతో తయారింపబడినది.

అమృతధార్మశ్రీ (రేడియం)

H.O. మూరుబేరు. పశ్చిమ (జిల్లా)

బెంగాల్ బెల్టింగ్ వర్క్స్

లిమిటెడ్

2, డల్‌హౌసీ స్క్వేర్ ఈస్టు, కలకత్తా.

Tele: "BEBELWOR" Phone: 23 1951, 19

నాణ్యమైన వెంద్రుకల, నూలు, రబ్బర్ కన్వేయర్ బెల్టింగులు

ఫైర్ అండ్ డెలివరీ హోస్-పైపులు తయారుచేయువారు

గొప్ప సాంకేతిక ప్రవీణుల పర్యవేక్షణక్రింద శ్రేష్ఠమైన ముడిసరుకులతో తయారుచేయబడినవి.

శ్రీ భుజంగరాజ్వైద్యశాల

ఆంధ్రదేశమున ప్రప్రథమగా స్థాపింపబడి, అపార కృషితోను, కడు నిపుణతతోను ఔషధములు తయారుచేయుటలో పేరొంది అనేకవేల దుర్యోగ అభిమానములకు పాత్రమగు ఆంధ్రదేశ ప్రముఖులగు భారతదేశమందలి అన్ని రాష్ట్రములందును బర్మా, సిలోన్ మున్నగు విదేశములందుగూడ తన శాస్త్రోక్త ఔషధములకు పేరుప్రఖ్యాతు లార్జించుకొన్న

కావలసిన ఔషధములకు నేడే వ్రాయుడు. కాటలాగు, సలహా ఉచితము.

ప్రొప్రయిటర్స్: "భిషక్ శిరోమణి" పొన్నాడ పేరయ్య ఉ సన్సు

అళ్ళరేవు, తూర్పు గోదావరి జిల్లా.

మీరు ఈ మందుతో దగ్గును నిలపగలరు

కళ్ళుకాయి దగ్గునకు వెంటనే పనిచేయును.

సిరప్ పెర్టుసాల్

ఒక సీసా ఇంటిలో వుంచుకోండి

నవరత్న ఫార్మస్యూటికల్ లబొరటరీస్

బొబ్బిలి-పి. ఆంధ్ర-పి.

16-1-57

ఆంధ్రప్రభ

సచిత్ర వార పత్రిక

80 పేజీలు

వెల 4 అణా

సంక్రాంతి ప్రత్యేక సంచిక

ప్రమదావనం:

సంక్రాంతి దిక్కులు: బంగాలు అస్సాం జార్ఖండ్ దిక్కులు—మూడిళ్ల పిండం తెప్పించి ఎత్తాయితే: బహుకాల చిత్రాలు రేడియో కుళ్ళు, టేబుల్ క్లాత్‌లు, పిరదాలు, విసనకర్రలు, టోపీలు వగైరా. క్రాస్ స్టిచింగ్: కరిందు (కొత్త కళాలు. కలర్స్). అందాలు మీదే దిక్కులు. సంక్రాంతి పండుగలు: పశి హోనుమంతుని పండిన బహుకాల వ్యాసాలు: భగుమ్మాత్ర కథలు, బ్రహ్మదేవాలయం బాలప్రతిభ కథలు:

సంక్రాంతి కానుక, నిరీ మాటంకారి, త్యాగం, టెలిఫోను కథ

సంక్రాంతి సౌందర్య దృశ్యాల పర్ణ చిత్రాలు, ఫొటోలు పిలలో కొన్ని. గొబ్బెమ్మలు, సంక్రాంతి భిక్ష, సంక్రాంతి ధాన్యలక్ష్మి, దేవర, సంక్రాంతి కోడిపందెం, ప్రసాధనం, భోగిమంటలు, సంక్రాంతి గంగిరెద్దు, సంక్రాంతి చిత్రప్రదర్శనలో వ్యాసాలు, చిత్రవిజయానికి మాత్రాలు. సీమలో ఐకమత్యం, పరిచయాలు వగైరా పద్యాలు, గేయాలు, గొబ్బిపాటలు, మామూలు కీర్తనలతోపాటు మరెన్నో ప్రతే కా

బాణభట్ట కాదంబరి

రేడియో ధార్మిక శక్తి

పోలీసులు తమ్ముళ్ళు

పోలీసులు తమ్ముళ్ళు

పోలీసులు తమ్ముళ్ళు